తగ్గిన వరి దిగుబడి

- గతేడాది పోలిస్తే లక్షన్నర క్వింటాళ్ల తక్కువ
- గతేడాది 2 లక్షల క్వింటాళ్లకు పైగా దిగుబడి


నవాబుపేట కామారంలో వరి కోత కోస్తున్న మిషన్

నవాబుపేట: మండలంలో ధాన్యం గతేడాదితో పోలిస్తే పెద్ద ఎత్తున తగ్గింది. గతేడాది వేసవిలో మండలంలో ధాన్యం కొనుగోళ్లు దాదాపుగా 2 లక్షల క్వింటాళ్లకు పైగానే దిగుబడి వచ్చింది. తాజాగా కేవలం 60 నుంచి 70 వేల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. గతేడాది 9,593 ఎకరాల్లో వారి సాగు చేశారు. తాజాగా వాటికి దాదాపుగా 2,39,825 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. తాజాగా 6,789 ఎకరాల్లో వరి సాగు చేస్తే వాటిలో దాదాపుగా 2వేల ఎకరాలకు పైగానే నీరు లేక ఎండిపోయింది. దీంతో 60 వేల క్వింటాళ్ల నుంచి 70 వేల లోపు మాత్రమే దిగుబడి రానుంది. గతేడాది ధాన్యం కొనుగోలుకు మండలంలో 11 కొనుగోలు కేంద్రాలు మొదటి దశలో, అనంతరం మరో 6 కొనుగోలు కేంద్రాలు రెండో దశలో ఏర్పాటు చేశారు. తాజాగా కేవలం 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

ఆది నుంచి భయం..

ధాన్యం దిగుబడి భారీగా తగ్గటానికి భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లలో నీరు రైతులు వేసిన సగం పంటలు ఎండిపోయాయి. పంటలకు కూలీల కొరత వచ్చే అవకాశం ఉండటం పైగా వరి కోత మిషన్లు సైతం అందుబాటులో లేకపోవటంతో రైతులు ఎదురు చూస్తున్నారు. కాగా ఇప్పటికే సగం పంట ఎండిపోగా ఉన్న పంటను కాపాడుకుని తొందరగా కోయాలని అన్నదాత ఎదురు చూస్తున్నాడు. దీంతో మొదట పంటలు వేస్తే అవి నీరందక ఎండిపోగా, తాజాగా కోతల సమయంలో

రైతులు తొందర పడవద్దు



రైతులు తొందరపడి ధాన్యం తక్కువ ధరకు విక్రయించవద్దు. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర అందించి, రైతులందరి ధాన్యం కొంటాం. ధర రాదని అపోహలతో వ్యాపారులకు ధాన్యం విక్రయించవద్దు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతువేదికల చెంత ధాన్యం నిల్వ చేసే సదుపాయం ఉంది.

– కృష్ణకిశోర్, ఏఓ, నవాబుపేట

క్లుప్తంగా

సెల్‌టవర్ వద్దని వినతి

జడ్చర్ల టౌన్: విద్యానగర్ కాలనీలో ఇళ్ల మధ్యలో సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటు చేయరాదంటూ గురువారం మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజయ్యకు కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు. సెల్ టవర్‌ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు తాలుకా క్లబ్‌లో అవగాహన సదస్సు నిర్వహించేందుకు వచ్చారు. సదస్సుకు నిర్ణీత సమయంలో నిర్వాహకులు రాకపోవటంతో సదస్సుకు వచ్చిన కమిషనర్‌కు కాలనివాసులు వినతిపత్రం సమర్పించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టవర్ ఏర్పాటుకు అంగీకరించేది లేదని తెలియజేశారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కాలనీవాసుల వినతి మేరకు టవర్ ఏర్పాటు చేయరాదని ఆదేశించారు. మరోచోట ఏర్పాటు చేసుకోవాలన్నారు. పది నెలలుగా టవర్ ఏర్పాటు విషయంలో వివాదం రాజుకుంటుంది. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌తోపాటు మహిళలు హైకోర్టును ఆశ్రయించి టవర్ ఏర్పాటు చేయరాదంటూ స్టే తీసుకొచ్చారు.

కూలీలు జాగ్రత్తలు పాటించాలి

నవాబుపేట: ఎండలు ఎక్కువగా ఉండటంతో ఉపాధి కూలీలు పనులు చేసే చోట జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఓ జ్యోతి తెలిపారు. గురువారం ఎండల తీవ్రత విషయంపై ఉపాధి సిబ్బందికి ఎండలకు తీసుకునే జాగ్రత్తలు వివరించారు. కవర్లతో నీడలు ఏర్పాటు చేసుకుని పని చేయాలన్నారు. అలాగే పని వేళలు మార్చుకుని ఉదయం తొందరగా పనికి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోవాలన్నారు. అలాగే తాగునీటి వసతిని పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేయాలని సూచించారు.

మోదీ పాలనలో కార్మిక చట్టాలు సమాధి

పాలమూరు: కేంద్రంలో మోదీ పదేళ్ల పాలనలో కార్మిక చట్టాలు సమాధి కట్టారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సురేష్ అన్నారు. మే డే వారోత్సవాలు పురస్కరించుకుని గురువారం పాలమూరు మెడికల్ కళాశాలలో ర్యాలీ నిర్వహించి, జెండా ఆవిష్కరించారు. బ్రిటిష్ కాలంలోనే కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడా పారిశ్రామిక కార్పొరేట్ దోపిడి శక్తులకు ఊడిగం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సాయి ప్రకాష్, చెన్నయ్య, నరసింహ, దేవానంద్, రంగన్న పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు



బాలానగర్: పార్లమెంట్ ఎన్నికలు సాఫీగా సాగేలా మేము సైతం మీతో కార్యక్రమాన్ని పోలీసులు గురువారం నిర్వహించారు. ఎస్‌ఐ తిరుపాజీ ఆధ్వర్యంలో ఐటీబీపీ ఫోర్సు కమాండర్ రమేష్ చందర్‌తో సహా 35 మంది అధికారులు కవాతు నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు మోతీఘణపూర్, ఉడిత్యాల, గుండేడ్‌లో కవాతు కొనసాగించారు. ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని ఎస్‌ఐ పిలుపునిచ్చారు. పోలీసులు, ప్రత్యేక బలగాలు మీకు మద్దతుగా నిలుస్తాయని అన్నారు.

భక్తిశ్రద్ధలతో మారు పూజలు



దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో ఈశ్వర వీరప్పయ్యస్వామి ఆలయాల్లో గురువారం ఘనంగా మారుపూజలు చేశారు. ఇటీవల ఆలయాల్లో సప్తాహ మహోత్సవాలు ముగియడంతో చివరగా మారుపూజలు నిర్వహించే ఆనవాయితీ ఉంది. ఈ మేరకు గురువారం దేవాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రముఖులకు ఇంటింటికీ వెళ్లి ప్రసాదాలను అందజేశారు.

పార్టీ మార్పుపై ఆలోచించుకోండి

బాలానగర్: బీఆర్‌ఎస్‌ను వీడి బీజేపీ, కాంగ్రెస్‌లో చేరుతున్న వారు పునరాలోచించుకోవాలని ఎంపీపీ వెంకటాచారి గురువారం ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వంటి నాయకుడు దొరకరని తెలిపారు. రాబోనున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, అప్పుడు మీ పరిస్థితి ఏంటని గుర్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికైనా పార్టీ మారే ఆలోచన మానుకోవాలని ఆయన తెలిపారు.

నేడు మహమ్మదాబాద్‌లో ప్రచారం

మహమ్మదాబాద్: మండలం శుక్రవారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ప్రచారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ తెలిపారు. ఆముదాలగడ్డతండా, చీకర్లబండతండా, గాధిర్యాల్, గువ్వోనికుంటతండా, చౌదర్‌పల్లి, పెద్దతాండ, మంగంపేట్, మొకర్లాబాద్, ముందలితండా, షేక్‌పల్లి, వెంకట్‌రెడ్డిపల్లిలో ఉంటుందని తెలిపారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం


పేరూర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి


దేవరకద్రలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

దేవరకద్ర రూరల్: హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా గురువారం పేరూర్, ఇస్రంపల్లి, కౌకుంట్లలో ప్రచారం నిర్వహించారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను పూర్తిగా మోసం చేసిందన్నారు. ప్రజలు మరోకసారి మోసపోకుండా బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిష్టన్న, జహంగీర్, శ్రీకాంత్‌యాదవ్, కర్ణంరాజు, దోబ్బలి అంజి, కేబీఆర్ గౌడ్, శేఖర్ రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: బీఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించి ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని గురువారం మండలంలోని అప్పంపల్లి, దాసర్‌పల్లి, తిర్మలాపురంలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోమారు ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

దేవరకద్ర: నియోజకవర్గకేంద్రంలో గురవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు వాడల్లో తిరిగి మని మాజీ సీఎం కేసీఆర్‌కు మద్దతు ఇస్తు కారు గుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జట్టి నర్సింహారెడ్డి, కరణంరాజు, వెంకటేష్, ఆంజనేయులు, యుగంధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాల్‌రాజు, పురేందర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మళ్లీ మోదీ అధికారంలోకి..


నంచర్లలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు


చిన్నరాజమూర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

మహమ్మదాబాద్: కేంద్రంలో మళ్లీ నరేంద్రమోదీ అధికారంలోకి రావడం ఖాయమని మండల ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని నంచర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందుకు ప్రతీ యువతీ యువకులు బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉమారెడ్డి, చంద్రయ్య, అంజి తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: మండలంలోని కాకర్‌జాల్‌తండా, పుట్టోనిపల్లి, దేపల్లి, పుట్టోనిపల్లితండాల్లో బీజేపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాలమూర్‌లో డీకే అరుణను గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఉపాధి పని చేసే చోటనే కలిసి వారికి పథకాలు వివరించారు. కార్యక్రమంలో బాలు, సతీష్‌గౌడ్, అర్జున్‌రెడ్డి, యాదయ్య, శివ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శివ, మల్లేష్, నర్సింహ, సుధాకర్, రవి, రమేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

హన్వాద: ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయమని పార్టీ జిల్లా కార్యదర్శి కొండబుచ్చిరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో పర్యటించారు. కార్యక్రమంలో వెంకటయ్య, మహేందర్‌రెడ్డి, అంజయ్య, లింగం, బాలగోపి, బాల్‌రాజు పాల్గొన్నారు.

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంతో పాటు చిన్నరాజమూర్, చౌదర్‌పల్లిలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేవరకద్రలో కృష్ణంరాజు, చిన్నరాజమూర్‌లో నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి డీకే అరుణను గెలిపించాలని కోరారు.

సత్తాచాటిన లిటిల్‌స్కాలర్స్ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన ఆరుగరు విద్యార్థులకు 10 జీపీఏ, 9.8 జీపీఏ 26 మంది, 9.0 జీపీఏతో 100శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. జలజం సత్యానారాయణ ఆశయాలకు అనుగుణంగా ఆలోచనలకు పనిచేస్తామని, విద్యార్థులకు భవిష్యత్‌కు కృషి చేస్తామని యాజమాన్యం తెలిపారు.

కరాటే మార్షల్‌ఆర్ట్స్‌లో ప్రతిభచాటాలి


కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ క్రీడలు: విద్యార్థులు కరాటే మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభచాటాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. కింగ్‌షోటో కాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో గురువారం 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కింగ్‌షోటోకాన్ ఆధ్వర్యంలో వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాలు నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ కరాటే నేర్చుకునేవారు చదువులో కూడా ముందుంటారని అన్నారు. కరాటే శిక్షణ శిబిరాన్ని చిన్నారులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కింగ్‌షోటోకాన్ చైర్మన్ లక్ష్మణ్, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, సాదత్‌అలీ సాదుల్లా, అక్బర్, కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ క్రీడాశిబిరం ప్రారంభం

జడ్చర్ల: మండలంలోని కోడ్గల్ జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో గురువారం వేసవి క్రీడా శిబిరాన్ని ప్రారంభించినట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ తెలిపారు. పట్టణంలోని మినీ స్టేడియంలో కూడా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హ్యాండ్‌బాల్‌పై ఆసక్తి గల వారు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతిభ చూపిన శ్రీ ప్రజ్ఞ విద్యార్థులు



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని శ్రీ ప్రజ్ఞ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సెస్సీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులు సాక్షి 9.8, తహూర ముస్కాన్ 9.8, దానియా షరీఫ్ 9.8, వెంకటచందు 9.8 జీపీఏ సాధించారు. పాఠశాలలో వందశాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలిపారు.

వేసవి యోగా శిబిరం ప్రారంభం



మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, జిల్లా యువజన, క్రీడలశాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏనుగొండలోగల అనాథ శరణాలయంలో వేసవి యోగా శిక్షణా శిబిరం ప్రారంభమైంది. కార్యక్రమానికి న్యాయవాది మనోహర్‌రెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు, గంగాధర్ హాజరయ్యారు. గత నెలలో జరిగిన ఖేలో ఇండియా లీగ్‌లో పాల్గొన్న సుప్రజ, స్వప్నలకు న్యాయవాది మనోహర్‌రెడ్డి చెరో రూ.5వేలు నగదు ప్రోత్సాహకం అందజేశారు. అదే విధంగా మిగతా యోగా క్రీడాకారులకు క్రీడా సామగ్రి కోసం మరో రూ.10వేలు ఇచ్చారు. యోగా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభచాటి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో దత్తురావు, పురుషోత్తం, బాబుల్‌రెడ్డి, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, సాయికుమార్, యూ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఓటర్ స్లిప్‌ల పంపిణీ


ఓటరు స్లిప్ పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓ

జడ్చర్ల టౌన్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మొత్తం ఓటర్లు 86,608మంది ఉండగా పురుషులు 42,747 మంది, మహిళలు 43,856మంది, ఐదుగురు ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు. మండలంలో మొత్తం 103 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో మున్సిపాలిటీ పరిధిలో 49 స్టేషన్లు ఏర్పాటు చేయగా, అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ ఓటింగ్ కోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. 103 పోలింగ్ స్టేషన్లలోనూ ఓటరు స్లిప్‌లు పంపిణీ ప్రారంభమైంది. బీఎల్‌ఓలు ఇంటింటికీ తిరుగుతూ స్లిప్‌లను అందజేస్తున్నారు. ఓటరు స్లిప్‌లు అందని వారు సంబంధిత పోలింగ్ కేంద్రంలోని బీఎల్‌ఓను సంప్రదించాలని అధికారులు పిలుపునిచ్చారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

బాలానగర్: మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ శ్రీనివాస్‌నాయక్ ఏకంగా 20 ప్రచార రథాలతో మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కత్తెర గుర్తుకు ఓటేయాలని ప్రచార రథాలతో ఆకట్టుకున్నారు.


బాలానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి

భవిష్యత్ అంతా కాంగ్రెస్ పార్టీదే


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: రాష్ట్రంలోనే కాదు ఇప్పుడు దేశ ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, భవిష్యత్ అంతా కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మండలం తెలుగు గూడెం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదల పక్షాన నిలబడి పనిచేస్తుందని, అందుకే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ అనేది ఇక భ్రమే అని, బీజేపీ మునిగే పడవ లాంటిదన్నారు. కార్యక్రమంలో మల్లు నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు, కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు


భూత్పూర్ ఎంపీపీని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

భూత్పూర్: కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, కొత్తగా పార్టీలోకి చేరిన వారికి రాబోయే రోజుల్లో రాజకీయ భవిష్యత్ ఉంటుందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే మధుసుదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన భూత్పూర్ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, కర్వెన ఎంపీటీసీ నిర్మల, రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ప్రియాంకరెడ్డి, జహంగీర్ బీ, మద్దిగట్ల, ఎల్కిచర్ల, కర్వెన, అన్నాసాగర్ చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కప్పెట బీజేపీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు 800లకుపైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి మాట్లాడుతూ బీజేపీ కుల, మతాలకు విభేదాలు పెట్టి క్షణికావేశంలో ఓటు వేస్తే భవిష్యత్‌లో, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని, సంక్షేమం ఆగిపోతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి కావడం, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి , చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కొత్త వారు వచ్చినా, పాత వారి స్థానం సుముచితంగా ఉంటుందని, కష్టపడి ఎంపీగా చల్లా వంశీచందరెడ్డిని గెలిపించడానికి కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. కార్యక్రమంలో వెంకట్ నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌గౌడ్, విజయ్‌గౌడ్, అన్వర్ పాష, సంజీవరెడ్డి, వెంకట్‌నారాయణ, అబ్బుబాకర్ సిద్దికి పాల్గొన్నారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని కురుమవాడకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 25 మంది గురువారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాంపండు, జవహర్, నరసింహ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపునకు కృషి చేయాలి..

చిన్నచింతకుంట: కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు దమగ్నాపురంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వెంకటేష్, జీజీ పాల్, బాల్‌రాజు, వజీర్ బాబు, జైపాల్‌రెడ్డి ఉన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీలతో రాష్ట్రం ఆగమైంది


ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు

హన్వాద: పదేళ్లలో బీఆర్‌ఎస్, బీజేపీ పాలనలో తెలంగాణ ఆగమైందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని తిరుమలగిరి, నాగినోనిపల్లి, ఇబ్రహీంబాద్, పుల్పోనిపల్లిలో ప్రచారంలో పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి చల్లావంశీచంద్‌రెడ్డికి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ ఉత్తిమాటలతో ఉక్కిరిబిక్కిరి చేశారని, మన బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఎద్దేవచేశారు. పదేళ్ల కాలంలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని నిలువునా ముంచిన పార్టీ బీఆర్‌ఎస్ అని విమర్శించారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, మున్నూర్‌రవి, కృష్ణయ్య, మహేందర్‌రెడ్డి, బాలాజి, మున్నయ్య, రఘుపతిరెడ్డి, రాములు, కొండయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుతో మరింత అభివృద్ధి..

జడ్చర్ల: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని, ఎంపీగా తమ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం..

మహమ్మదాబాద్: కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మండల అధ్యక్షుడు కేఎం.నారాయణ తెలిపారు. మండల కేంద్రంతోపాటు అన్నారెడ్డిపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు రైతులకు నిరుపేదలకు ఎంతో అండగా ఉంటాయని, అలాంటి పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలంటే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో గణేష్‌రాథోడ్, శాంతిబాయి, మోహన్, కమతం రాజేందర్‌రెడ్డి, పవన్‌కుమార్, నాగయ్య, లక్ష్మీ, గోపాల్, పాల్గుణ, లోక్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర: మండలంలోని నార్లోనికుంట్లలో పంట పొలాల్లో పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అంజిల్‌రెడ్డి, గోవర్ధన్‌యాదవ్, రాజేశ్వర్‌రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కౌకుంట్ల మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కిషన్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

FORMAT C-1

(For Candidate to Publish in News Papers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court In WP (civil) No. 536 of 2011 (public interest foundation & ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : CHALLA VAMSHI CHAND REDDY
Name of political party : INDIAN NATIONAL CONGRES
Name of Election : HOUSE OF THE PEOPLE(LOKSABHA-2024)
*Name of Constituency : 11-MAHABUBNAGAR

I,CHALLA VAMSHI CHAND REDDY, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

SI No.	Name of Court	Case No. and dated	Status Of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	2-III, Addl Jr. CIVIL JUDGE CUM, III-Addl. JMFC, MAHABUBNAGAR	CC.NO.35/2020.	Pending	U/s.341, 342, 427, r/w 34 IPC.WRONGFULLY RESTRAINS, MISCHIEF CAUSING LOSS OR DAMAGE.
2	1st CLASS JUDICIAL MAGISTRATE, KALWAKURTHY, NAGARKURNOOL DISTRICT, T.S.	STC.No.942/2020,	Pending	U/s.188 IPC. DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY A PUBLIC SERVANT.
3	SPL.SESSIONS JUDGE FOR MP's &MLA's NAMPALLY. HYDERABAD, T.S.	C.C.NO.5/2019,	Appeal Pending on the file of the Hon'ble High Court for the State Of Telangana, with appeal No.CRLA.NO: 216/2021,	U/s.143, 341, 186, r/w149 IPC. UNLAWFUL ASSEMBLY UBSTRUCTING THE PUBLIC SERVANT IN THE DISCHARGE OF HIS PUBLIC FUNTIONS.

(B) Details about cases of conviction for criminal offences

SI No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	SPL.SESSIONS JUDGE FOR MP's &MLA's NAMPALLY. HYDERABAD, T.S	C.C.NO.5/2019, U/s,143, 341, 186, r/w.149 IPC. UNLAWFUL ASSEMBLY, UBSTRUCTING THE PUBLIC SERVANT IN THE DISCHARGE OF HIS PUBLIC FUNCTIONS. FINE AN AMOUNT OF RS.3500/-.	FINE AN AMOUNT OF RS. 3500/-.
2	Nil	Nil	Nil
3	Nil	Nil	Nil